

ఎ.ంవం. అయోధ్యారెడ్డి

# పొగమేఘాలు



ఆ కుర్రాడికి పదహారేళ్ళుకూడా వుండవేమో —

అంత చిన్న వయసులో అతను రిక్షా తొక్కుతుంటే చూసేవాళ్ళకి బాధాకరంగానే వుంటుంది. ఆ సమయంలో రిక్షాలో కూర్చుని వున్నది నేనే కనుక కొంచెం ఎక్కువే బాధ పడ్డాను.

ఆ కుర్రాడిదేం కొట్టొచ్చే పర్సనాలిటీ కాదు. సన్నగా పొడుగ్గా వున్నాడు. చురుకైన కళ్ళు, అమాయికమైన మొహం —కాకి నిక్కరూ నీలంరంగు చొక్కా వేసుకున్నాడు.

ఆ రోజు తీసుకోవాల్సిన చివరి క్లాసు అనుకోకుండా కాన్సిలవటంతో ఓ గంటముందు గానే కాలేజిలోంచి బయటపడ్డాను. గేటు దాటి రోడ్డుమీదికొచ్చి రిక్షాకోసం చూస్తున్నాను. ఇంతలో "నమస్కారం మాస్టారూ...! రిక్షా కావాలా ?" అనే మాటతో నా పక్కనే రిక్షా వొచ్చి ఆగింది.

బేరమేమీ చెయ్యకుండానే రిక్షా యెక్కాను. కారణం—నేను ఆ కుర్రాడి రిక్షాలో యెక్కటం వరుసగా అది మూడోరోజు.

"లక్డికాపూల్ ఎంతివ్వమంటావోయ్ ?" అన్నాను మొదటిరోజు అతనితో బేరమాడుతూ.

"మీ ఇష్టం మాష్టారూ! మీకు తోచినంత యివ్వండి—" అతని గొంతులో వినయత.

"మీ రిక్షావాళ్ళతో యిదేనోయ్ చిక్కు. మొదట రిక్షా ఎక్కేముందు ఇలాగే మీ ఇష్టమంటారు. తీరా దిగేటప్పుడు గొడవ చేస్తారు."

"లేదు మాష్టారు! నేనలాంటివాణ్ణి కాదు. అసలు మీరు నాకు బాడుగ ఇవ్వకున్నా కూడా సంతోషంగా వెళ్ళిపోతాను —" అన్నాడా కుర్రాడు మెడచుట్టూవున్న రుమాలుతీసి సీటు మీద దుమ్ము దులుపుతూ.

అతనలా మాట్లాడ్డం విచిత్రంగానే తోచినా నేనిక బేరం చెయ్యలేదు. ఎక్కికూర్చున్నాను. రిక్షా లక్డికాపూల్ చేరుకున్నాక — "మీ ఇల్లెక్కడో చెప్పండి మాష్టారూ! తీసుకెళ్ళి దింపుతాను —" అన్నాడా కుర్రాడు.

"ఫర్వాలేదు లేవోయ్ దగ్గిరే — నడిచి వెళ్తాను" అని నేనెంత చెప్పినా అతను వినిపించుకోలేదు. చేసేదిలేక అడ్రస్ చెప్పాను. రిక్షా దిగాక రెండ్రూపాయల నోటిస్తే తీసుకొని — "వస్తాను మాష్టారూ...నమస్తే...!" అంటూ వినయంగా చేతులు జోడించి, రిక్షా మలుపుకొని వెళ్ళిపోయాడు. చాలా చిత్రమైన కుర్రాడు అనుకున్నాను లోపలకువెళ్తూ.

ఆ మరునాడుకూడా నేను క్లాసులు ముగించుకొని బయటికొచ్చేసరికి "రిక్షాకావాలా మాష్టారూ ?" అంటూ అతను నా ప్రక్కనే ప్రత్యక్షమయ్యాడు. అతను నా రాకకోసం కావాలనే అలా కాలేజి బయట చాలా సేపట్నుంచి కాచుకొని వున్నాడనిపించింది. అతనెందుకలా చేస్తున్నాడో నాకర్థంకాలేదు. అలాగే ఇది మూడవ రోజు ...

నేను ఆలోచన్ల నుంచి తేరుకొనే సరికి రిక్షా తొక్కుతూ చిన్నగా పాడుతున్నాడు. "విశ్వమంతా నిండి, వెలిబూది వోలె— బహుళ పంచమి జ్యోత్స్న భయపెట్టు నన్ను!"

నేను ఉలిక్కిపడినంత పన్చేశాను.

అతనో అందమైన
యువకుడు.
కావలసినంత డబ్బుంది.
సుఖంగా
బ్రతకడానికి కావలసిన
హంగులన్నీ ఉన్నాయి.
అయినా
అతను జైలుకెళ్ళాడు.
కావాలనే వెళ్ళాడు!



స్త్రీపక్షపాతిగా
పేరు పొందిన
శ్రీమతి కె. రామలక్ష్మి
సృష్టించిన
మరో వెరైటీ నవల
దేవుడు లేని చోట
ప్రారంభసంచికనుంచే
రేపటి తరానికి
ఈతరం పత్రిక
పల్లకి
సచిత్ర వార పత్రిక

# పొగ మేడలు

మామూలుగా రిక్షావాళ్ళు ఏ సినిమా పాటో పాడతారు. కానీ అతను పాడినవి శ్రీశ్రీ గేయం లోని చరణాలు.

కుతూహలాణ్ణాచుకోవటం నావల్ల కాలేదు. అప్పటికతని వివరాలు సేకరించాలన్పించింది.

"చూడు బాబూ— నీ పేరేమిటి ...?" అడిగాను.

గాలివాలున నా ప్రశ్న సరిగా విన్పించ నట్లుంది. చిన్నగా తల వెనక్కి తిప్పి "ఏమిటి మాష్టారూ ?" అన్నాడతను.

"నీ పేరేమిటని అడుగుతున్నా—"

"రాములు మాష్టారూ."

"ఎంతవరకూ చదువుకున్నావ్ ?" అతని మాటలు, నడవడీ చూశాక ఈ ప్రశ్న అడగా లన్పించింది.

లక్‌డికాఫూల్ చౌరస్తా వద్ద సిగ్నల్ పచ్చ లైటు చూపగానే రిక్షాను ముందుకు కదిలిస్తూ చెప్పాడు రాములు — "పదోక్లాసు వరకూ చదివా నండీ— కానీ ప్యాసవలేదు —"

"పోయిందన్నమాట —"

"లేదు మాష్టారు ! నేనసలు పరీక్షే ఇవ్వలేదు. ఇచ్చుంటే పోవటమన్న ప్రశ్నేలేదు. తప్పక ఫస్టుక్లాసులో ప్యాసయేవాణ్ణి —"

ముచ్చటేసిందా కుర్రాడి మాటలు వింటుంటే. ఎంత ఆత్మవిశ్వాసమో అనుకున్నా.

"మరెందుకివ్వలేదోయ్ ? ఏదైనా జబ్బు పడ్డావా ?"

"కాదండీ... జబ్బు పడలేదు" రాములు గొంతు విషాదంగా పల్కింది "మా కుటుంబ పరిస్థితులు అనుకూలించక —"

ఈలోగా మా ఇల్లొచ్చేసింది. రాములు రిక్షా ఆపి దిగాడు.

"నీకు అమ్మా నాన్నా లేరా రాములూ ?" ప్రశ్నించాను అతనికి రెండు రూపాయలూ అందజేస్తూ.

"ఉన్నారు మాష్టారూ ! తల్లిలేదు గాని తండ్రీ, ఓ తమ్ముడూ, ఇద్దరు చెల్లాయిలూ ఉన్నారు—" ఈ మాటలంటున్నప్పుడు రాములు ముఖం యెందుకో మబ్బులు కమ్మిన ఆకాశంలా అయ్యింది. అతను నమస్కారం చేసి రిక్షా తిప్పుకొని వెళ్ళిపోయాడు.

* * *

నా జీవితంలో సాయంకాలం జరిగే అనుభవాల్లో ఒక అనుభవంగా మొదలైన రాములు పరిచయం క్రమంగా వృద్ధి చెందింది.

రోజూ నేను కాలేజి ముగించుకొని బయట కొచ్చే సమయానికి రాములు రిక్షాతో గేటువద్ద సిద్ధంగా ఉండేవాడు. ఒకవేళ ఏనాడైనా అనుకోకుండా నేను ముందుగానే వెళ్ళిపోవాల్సి వొస్తే తను సాయంత్రం కాలేజి వరకొచ్చి చాలాసేపు చూసి తిరిగి వెళ్ళిపోయేవాడు.

## సందేశం?

నోటి నుండి
కురిసేవి మధురసూక్తులు
దినమంతా
పన్నేవి కుటిల యుక్తులు
నవీన
నాగరికతలో
ఇది
వినూత్న సందేశమేమో ?

— దశశ్రీ

రానాను రాములుతో పరిచయం పెరిగిన కొద్దీ అతన్లో ఒక కొత్త రూపం కన్పించ సాగింది నాకు. అతను చదివింది పదో తరగతే అయినా అతన్లో వున్న విజ్ఞాన దాహం నాకు అబ్బుర మన్పించేది. రోడ్డు పక్కన ఎవరైనా విద్యార్థులు చేత పుస్తకాలతో వెళ్ళటం కన్పిస్తే చాలు రాములు రిక్షాకి హఠాత్తుగా బ్రేకులు పడేవి. ఎంతో ఆరాటంగా చూసేవాడు వాళ్ళకేసి —

"చదువుకోవటమనేది నిజంగా గొప్ప వరం కదూ మాష్టారూ ?" అనేవాడు నాకేసి తిరిగి. నాకెంతో జాలి వేసేది—"అవునోయ్" అనేవాణ్ణి ఏమనడానికి తోచక.

చదువుమీదున్న రాములు ఆసక్తి పరిమిత మైంది కాదు. ముఖ్యంగా రాములుకి సాహిత్యంతో పరిచయం బాగా వుందన్న సత్యం గ్రహించ గల్గాను.

"చూడు రాములూ ! ఓ మాటడుగుతాను నిజం చెప్తావా ?" అన్నానోరోజు, రిక్షాలో పోతున్నప్పుడు.

"అడగండి మాష్టారూ"

"రోజు కాలేజి వొదలగానే వొచ్చి నన్ను రిక్షాలో దిగబెడుతున్నావు కదా ! దీనికోసం ఎంత టైము వృధా...? ఈ ఒక్క బేరంవల్ల నీకెంత నష్టం ? వొచ్చే సంపాదన పోవటం లేదూ...?"

"ఇది బేరం కాదు మాష్టారూ ! అభిమానం. అభిమానమున్నచోట లాభనష్టాల ప్రసక్తి ఉండకూడదు —" అన్నాడు రాములు.

"నేనంటే నీకెందుకోయ్ అభిమానం ?"

"చెప్పమంటారా ? కవిగా, రచయితగా నాకు మీరంటే వెర్రి అభిమానం. మీ రచనలు అన్నీ కాకపోయినా కొన్ని చదివాను. వాటిల్లో మీరెన్నుకొన్న వస్తువూ, యిచ్చిన సందేశాలూ, మీ సామాజిక స్పృహ గొప్పది మాష్టారూ ! అందుకే నా హృదయంలో రచయితగా మీరు అపూర్వ స్థానాన్ని పొందారు. ఇప్పుడు వ్యక్తిగా

ఆంధ్రుల అసమాన
అభిమాన రచయిత
మల్లాది
వెంకటకృష్ణమూర్తి
సరికొత్త వారపత్రిక
'పల్లకి' కి రాసే
సరికొత్త సీరియల్ నవల
తాతా
రాస్కెల్
ప్రారంభ సంచికనుంచే

ఇది...
సెక్స్‌కి సంబంధించిన నవలకాదు
సైన్స్‌కి సంబంధించిన నవలకాదు
సర్పాలకి సంబంధించిన నవలకాదు

ఇది...
ఓ తాత, మనవడి ఆప్యాయతకి
సంబంధించిన నవల
ఓ తల్లి, ఓ కొడుకు ప్రేమకి
సంబంధించిన నవల
ఓ చిన్నారి హృదయానికి, పెంపుడు
జంతువుకి సంబంధించిన నవల
మానవత్వానికి, మమతకి, మనసులకి
సంబంధించిన నవల

ఇది...ఆరేళ్ళ కుర్రాడికి చెందిన
వెరైటీ కుటుంబ నవల

రేపటి తరానికి
ఈతరం పత్రిక
పల్లకి
సచిత్ర వార పత్రిక

# పొగ మేడలు

కూడా మీరు ఉన్నతులని నమ్ముతున్నాను మీదీవూరేననీ, ఈ కాలేజిలో పన్జేస్తున్నారనీ నాకు మొన్నటిదాకా తెలియదు. లేకపోతే ఎప్పుడో మిమ్మల్ని దర్శించుకొని వుండేవాణ్ణి—''

అలా తెల్సిపోయింది రాములు కేవలం రిక్షా నడిపే రిక్షావాలా మాత్రమే కాదనీ – సాహితీ జిజ్ఞాస వున్న మంచి పాఠకుడనీ, స్కూల్ రోజుల్లోనే సాహిత్యంతో అతనికా సంబంధం ఏర్పడింది.

''నేను మొదట్నుంచీ చదువు పట్ల చాలా ఆసక్తిగా వుండేవాణ్ణి మాష్టారూ ! నేనంటే అమితంగా ఇష్టపడే మా స్కూల్లో తెలుగు మాష్టారు నా చేతికి ఒకరోజు 'మాలపల్లి' నవల యిచ్చి చదవమన్నారు. అంత లావు పుస్తకం చదువుతానా అని ముందు జంకినా తర్వాత పదిహేనురోజులపాటు కష్టపడి చదివి అది పూర్తిచేశాను. ఆ తర్వాత ఆ మాష్టారు దగ్గరే చాలా పుస్తకాలు తెచ్చుకొని చదివేవాణ్ణి. రాన్రాను సాహిత్యమంటే నాకు ప్రాణ సమానంగా తోచసాగింది. అసలైన విజ్ఞానం అందులోనే వుందనిపించేది. ఎక్కడ ఏ పుస్తకం అందుబాటులో వున్నా తెచ్చుకొని చదవకపోతే ప్రాణం కొట్టుకులాడిపోయేది'' చెప్పాడు ఓ రోజు రాములు.

రిక్షా తొక్కుతున్నంతసేపూ ఊరికే వుండేవాడు కాడతను. సాహిత్యానికీ, రచయితలకీ సంబంధించి చాలా ప్రశ్నలు వేసేవాడు. ఇప్పుడు తనకు దొరికే తీరిక సమయం చాలా తక్కువనీ, దాన్నే సద్వినియోగం చేసుకుని దొరికిన పుస్తకాలు చదువుతాననీ చెప్పాడు. ''కొన్ని పుస్తకాలు చదవాలని వున్నా అవి నా కందుబాటులో వుండవు మాష్టారూ ! వాటిని కొనుక్కునే శక్తి నాకు లేదు'' అనేవాడు.

''ఈ రోజు నుంచీ మీరు నాకు రిక్షా బాడుగ ఇవ్వద్దు మాష్టారూ'' అన్నాడొకసారి.

నేను తెల్లబోయాను – ''ఎందుకోయ్ ?''

''మరేం లేదు ! అవి మీ దగ్గరే వుంచండి. కొంత మొత్తం ప్రోగయ్యాక మీరే ఏవైనా మంచి పుస్తకాలు కొనివ్వండి—ఏమంటారు...?''

ఏమనగలను ... ? అభినందిస్తున్నట్లుగా అతన్ని చూసి, ప్రేమగా భుజం తట్టి – ''అలాగే'' అన్నాను.

రచయితగా రాములుకి నేనంటే ఎంత అభిమానమున్నా ఒక్కోసారి అతనిలోని నిశిత విమర్శకునికి ఈ అభిమానం అడ్డొచ్చేదికాదు. ఆ మధ్య ప్రముఖ వారపత్రిక సంపాదకుడైన నా మిత్రుడొకాయన కోరిక కాదనలేక ఇప్పుడున్న న్యూవేవ్‌కి అనుగుణంగా సస్పెన్స్ థ్రిల్లర్ సీరియల్ నొక్కదాన్ని రాసిచ్చాను. అది రాములు చదివాడు గావును, అన్నాడో రోజు –



''మీరట్లాంటి నవలలు రాయొద్దు మాష్టారూ !''

నిజమే ... ! అవి రాయటం నా ప్రవృత్తికి విరుద్ధం. కానీ మిత్రుని మాట కాదనలేక రాయాల్సొచ్చింది. ఇవేవీ చెప్పకుండా ''ఎందుకని రాయకూడదోయ్?'' అన్నాను అతనే మంటాడో విందామని.

రచయితగా పాఠకుల దృష్టిలో మీరు వేరు మాష్టారూ ! మీ నుండి మాలాంటివాళ్ళు ఆశించేది కూడా భిన్నంగా వుంటుంది. మధ్య తరగతి ప్రజల్ని ఊహా లోకంలో విహరింపజేసే ఇతి వృత్తాలతో ప్రేమకథలు రాసే చాలామంది రచయితల కంటేకూడా ఈ సస్పెన్స్ థ్రిల్లర్స్ రాసేవాళ్ళమీద నాకు చాలా చెడ్డ అభిప్రాయ ముంది. నాదృష్టిలో యివెందుకూ పనికిరానివి. దయచేసి ఇకముందు మీరిలాంటివి రాయకండి.''

అతను అప్పరాల్ రిక్షావాడు కావొచ్చును. కానీ నా పాఠకుడు. అతని విమర్శలో విజ్ఞత వుంది— ఆవేదనుంది.

ఈ విధంగా రాములు నా దృష్టిలో రోజు రోజుకీ ఎదిగిపోయాడు. అతన్ని ఓ రిక్షావాడిగా కాకుండా నా స్నేహితుడిగా చూడసాగాను.

* * *

ఓ ఆదివారం మూడుగంటలు దాటుతుండగా మా యింటి కొచ్చాడు రాములు. ఆ వేళకి తలుపులు తెరిచే వున్నాయి. రైటింగ్ టేబుల్ ముందు కూర్చొని రాసుకొంటున్నాను.

''లోపలికి రావొచ్చా మాష్టారూ ?'' అన్న ప్రశ్నకి తలెత్తి చూస్తే గుమ్మంలో రాములు కన్పించాడు.

''ఓ...రాములు...నువ్వా ... ? రారా...'' టేబుల్ ముందు నుంచి లేస్తూ సంతోషంగా ఆహ్వానించాను.

లోనికి రెండడుగులు వేసినవాడల్లా తటపటాయిస్తూ నిలబడి పోయాడు .రాములు. అంతదాకా నేను గమనించలేదు కాని బయట వర్షం పడుతోంది. రాములు బాగా తడిసిపోయాడు. చటుక్కున ఓ టవల్ తీసి అతనికి అందించాను.

—''బాగా తడిసిపోయావు తల తుడుచుకో. లేకపోతే జలుబు చేస్తుంది.''

''ఫర్వాలేదండీ... ! ఇది నాకలవాటే''

''అలా మొహమాట పడకు. నా మాట విని తల తుడుచుకో. ఆ చొక్కా కూడా విప్పి పిండుకో—ఆరుతుంది.''

నేను బలవంతం చెయ్యటంతో రాములు మరేమనకుండా టవలందుకున్నాడు. చొక్కా విప్పి గట్టిగా పిండి మళ్ళీ అదే తొడుక్కున్నాడు. నేను వారించబోతే వినలేదు. అతను వణుకుతున్నాడు. లోపలకెళ్ళి పదినిముషాల్లో వేడిగా ఛాయ్ తయారుచేసి తీసుకొచ్చాను.

మొహమాటంగా కప్పు అందుకొంటూ నాకేసి కృతజ్ఞతగా చూశాడు.

"ఇది వర్షాకాలం గదా — ఓ గొడుగు దగ్గరుంచుకోవాల్సిందోయ్" అన్నాను. అలా అన్నాక స్ఫురించింది అనాలోచితమైన మాటన్నానని సిగ్గుపడ్డాను.

రాములు చిన్నగా నవ్వాడు— "రిక్షా నడిపే వాళ్ళు వర్షానికి బెదిరితే యెలా మాష్టారూ ? గొడుగు చేతిలో వుంటే రిక్షా నడపటం రాదు. ఐనా మాష్టారూ... ! గొడుగంటే మాటలా ? నా మూడు రోజుల సంపాదన పెట్టినా రాదు."

"నువ్ రిక్షా యెంతకాలంగా తొక్కుతున్నావు రాములూ ?"

"దాదాపు రెండేళ్ల నుంచీ"

"అంతకు ముందేం చేసేవాడివి ? "

"స్కూల్ కెళ్ళే వాణ్ణండీ."

"మరి... ? "

రాములు విషాదంగా నా మొహంలోకి చూసి ఓ నిట్టూర్పు విడిచాడు. చూరు నుంచి ధారగా పడుతున్న వర్షం నీళ్ళతోనే తను తాగిన టీకప్పు కడుగుతూ చెప్పసాగాడు —

"చిన్నతనం నుంచీ నాకు చదువంటే ఎంతిష్టమో చెప్పలేను మాష్టారూ ! ప్రతి క్లాసూ మంచి మార్కులతో ప్యాసయ్యే వాణ్ణి. చదువంటే నాకెంత ఇష్టమో నా తల్లికి నేను చదవాలని అంత ఆరాటం. నా చదువు గురించి మా అయ్యతో పోట్లాడి, తను కడుపు మాడ్చుకొని నాకు పెట్టి నన్ను స్కూల్ కి పంపేది నా తల్లి.

మా అయ్య రిక్షా తొక్కేవాడు. అతని సంపాదనలో సగానికి పైగా తాగడానికీ సరిపోయేది. ఇంట్లోకి డబ్బులడిగితే నా తల్లి మీద చెయ్యి చేసుకునేవాడు మా అయ్య.

నా తల్లి కూలి పనికెళ్ళేది. ఉన్నోళ్ల ఇండ్లల్లో అంట్లు తోమేది. బట్టలుతికేది. క్షణం విశ్రాంతి లేకుండా ఆమె కష్టపడుతుంటే నా గుండె కోతకు గురవుతుండేది.

"నేను చదువుకోనమ్మా ...! ఏదైనా పని చేస్తాను" అనేవాణ్ణి ఆమె కష్టాలు చూడలేక.

వా ఆరాటాన్ని అర్థం చేసుకున్నట్లుగా నవ్వి, నన్ను ప్రేమగా దగ్గరకు తీసుకొని చెప్పేది నా తల్లి "లేదు బిడ్డా ...! నువ్ సదువుకోవలె. సదివి గొప్పోడివి కావాలె. మీ అయ్యలా రిక్షా తొక్కేబతుకు నీ కొద్దు. నీ సదువు కోసం నేనెన్ని కష్టాలైనా పడ్తాను. కానీ నువ్ మాత్రం సదూకోవాలె —"

నా తల్లి కష్టమ్మీద, ప్రోత్సాహం మీద నేను పదవ తరగతి వరకు వరకొచ్చాను. కాని నా చదువు మా అయ్యకంతగా ఇష్టముండేది కాదు.

"నీయమ్మ ...! రిచ్చావాడి కొడుకు రిచ్చావోడు కాకుండా కలకటేరవుతడా ? ఏందే వీడు సదూకునేది ?" అనేవాడు.

"ఇగో ...! నువ్ వాడి జోలికి మాత్రం యెళ్ళకు. నువ్ తిట్టినా, కొట్టినా ఆఖరికి ఇంట్లోకు నాలుగుపైసలియ్యకున్నా వాడి సదువు జోలికెళ్తే మాత్రం ఊరుకోను —" అని నా తల్లి గద్దించేది.

దాంతో యేమనేవాడు కాదు మా అయ్య. కానీ నేను పదోతరగతిలో వుండగా హఠాత్తుగా మా అమ్మ చచ్చిపోయింది. గుండె నెప్పితో పోయింది. ఇంకో నాల్గు నెలల్లో పరీక్షలు. నా తల్లి పోవటంతో మా అయ్యకి పూర్తి స్వేచ్ఛ దొరికింది. విచ్చలవిడిగా తయారయ్యాడు. గుడెసెకి రావటం చాలా వరకు తగ్గించేసాడు. సంపాయించిందంతా తాగటానికి పెట్టడం మొదలెట్టాడు. తమ్ముడూ, చెల్లాయిలూ ఆకలికి అలమటించిపోయే స్థితికొచ్చారు. మా అయ్యను డబ్బులడిగితే సాచి చెంపమీద ఒకటి కొట్టి— "పోరా ...! పోయి సంపాయించుకో ! నీకేం కాళ్ళు చేతులు లేవా ...? పోయి నువ్వో రిచ్చా తొక్కు—" అన్నాడు కటువుగా.

ఆ స్థితిలో యింక నేను చదువుకుంటానని ఎలా అనగలను ...? ముందు నేను కొంత సంపాదించాలి. నా చెల్లెళ్ళూ తమ్ముడూ ఆకలితో చావకుండా చూడాలి. ఫలితంగా నేనో రిక్షా అద్దెకు తీసుకొని నడపటం మొదలెట్టాను. మొదటకష్టమన్పించినా తర్వాత అలవాటు పడిపోయాను —" చెప్పటం ముగించి కళ్లు తుడుచుకున్నాడు రాములు.

నా మనసంతా అదోలా అయింది చాలా సేపు మౌనంగా వుండిపోయాను. నిశ్శబ్దాన్ని చీలుస్తూ రాములే అన్నాడు : "ఈ రిక్షా జీవితం చాలా కష్టంగా వుంది మాష్టారూ ! మానసికంగా శారీరికంగా క్షణం తీరుబడి దొరకని ఈ బ్రతుకంటే అసహ్యంగా ఉంది. దీని మూలంగా నేను చదువుకోలేకపోతున్నాను."

"నువ్ చదువుకుంటావా రాములూ ... ! నీ కన్నా ఏర్పాట్లూ చేస్తాను" అన్నాను సానుభూతిగా.

రాములు కళ్ళు కాంతితో నిండిపోయాయి ఈ మాట వినగానే. కానీ అంతలోనే ఏదో గుర్తు వచ్చినట్లుగా మొహం చిన్నబోయింది.

"లాభంలేదు మాష్టారూ ! ఇప్పుడున్న స్థితిలో అందుకు వీలుపడదు. పొద్దంతా రిక్షా తొక్కుతూ ఆ పని చెయ్యలేను. దీన్ని వొదుల్చుకొని కొంచెం తీరుబడిగల ఉద్యోగం వెతుక్కోవాలి. చదువుకోసం నేను రక్షా మానుతానంటే మా అయ్య అసలొప్పుకోడు. అసలు నా చేతిలో పుస్తకం చూస్తే చాలు మా అయ్య మండిపడతాడు. ఇష్టమొచ్చిన బూతులు తిడతాడు. ఒక్కోసారి పుస్తకం చించి పోగులు పెడతాడుకూడా —"


"మరి నువ్ ఈ ఇతర సాహిత్యమంతా ఎప్పుడు చదువుతావు... ?"

'రాత్రివేళ మాష్టారూ ! రాత్రి బాగా పొద్దుబోయింతర్వాత అందరూ, ముఖ్యంగా మా అయ్య నిద్రపోయాక దీపం వెలిగించుకొని కూర్చుంటాను. కానీ మాష్టారూ... పొద్దంతా రిక్షా తొక్కుతానా...? వెళ్లి ఇంట్లోకి కావల్సినవన్నీ చూడాలి. నేనే వంటచెయ్యాలి. దీంతో బాగా అలుపు వొస్తుంది. నిద్రపోవాలన్పిస్తుంది.'

గదిలో నెమ్మదిగా చీకటి తెరలు వ్యాపించసాగాయి. నేను లేచి లైటు వెలిగించాను. ఉలిక్కిపడుతూ లేచాడు రాములు.

"వెళతాను మాష్టారూ...! పొద్దుపోయింది, రిక్షాను ఓనర్ కి వాపస్ చెయ్యాలి. అదీగాక తమ్ముడూ చెల్లాయిలూ చూస్తుంటారు" అంటూ హడావిడిగా వెళ్లిపోయాడు.

* * *



# పొగ మేడలు

వారం రోజులు గడిచాయ్ —

హఠాత్తుగా నాకు కన్పించటం మానేసాడు రాములు. కాలేజి దగ్గరకు రాకపోయినా మా యింటివైపుకూడా రాలేదతను.

అతనికోసం పుస్తకాలు కొన్నాను. కనీసం వాటిని అతనికి అందజేద్దామనుకుంటే రాములు అయిపులేడు. ఏమైపోయాడా అన్న ఆందోళనతో కొద్ది రోజులు గడిపాను.

ఓ రోజు కాలేజినుంచి వొచ్చి గది తాళం తీస్తుంటే గొళ్ళానికి మడతపెట్టిన కాగితం కన్పించింది. విప్పిచూస్తే రాములు రాసింది. అక్షరాలు అస్తవ్యస్తంగా, వంకరటింకరగా ఉన్నాయి.

మాష్టరూ !

మీ కోసం వొచ్చాను — మీరు లేరు. ఈ మధ్య నాకో కొత్త ఉద్యోగం దొరికింది. అందుకే కొద్దిరోజులుగా మీక్కనిపించలేదు. ఈ ఉద్యోగం వల్ల నాకు చాలా తీరుబడి లభిస్తోంది. నాకెంతో ఆనందంగా వుంది. వొచ్చేవారం మిమ్మల్ని కల్సికొంటాను.

— రాములు.

ఆ ఉత్తరం నాక్కూడా చాలా సంతోషాన్నిచ్చింది. ఆదివారం కోసం ఎదుర్చూడసాగాను. కానీ అంతవరకూ ఆగాల్సిన అవసరం లేకుండానే నాకు రాములు తారసపడ్డాడు.

అతను అక్కడ అలా తారసపడ్తాడని నేనసలు ఊహించలేదు. ఓ ఫ్రెండ్‌ను కలవడానికి కోఠీ హస్పిటల్ వరకూ వొచ్చిన నాకు ఆ ఫ్రెండ్ ఎంతకూ రాకపోవటంతో కాఫీ త్రాగాలన్పించి హోటల్లో దూరాను.

హోటల్లో కూర్చున్నాక కాఫీ త్రాగాలన్న కోరిక కాస్తా టిఫిన్‌లోకి మారింది. మేనూ కార్డులోకి చూస్తూ వుండిపోయిన నాకు — "నమస్కారం మాష్టరూ !" అన్న గొంతు దగ్గిరగా విన్పించటంతో తలెత్తాను. ఎదురుగా రాములు. ఒట్టి రాములు కాదు — హోటల్ బేరర్‌గా యునీఫారమ్ ధరించి, చేతిలో ట్రే పట్టుకొని —

ఆశ్చర్యంలోంచి తేరుకోవడానికి నాకు రెండు నిముషాల పైనే పట్టింది. "రాములూ ... నువ్వా ... ! నువ్విక్కడ ... ?" అంటూ ఆగిపోయాను.

"అవును మాష్టరూ ! ఉండండి ఇప్పుడే వొస్తాను. ఈలోగా మీరు కాఫీ త్రాగండి — " అంటూ వెళ్లి రాములు పదిహేను నిముషాల్లో మామూలు దుస్తుల్లో తిరిగొచ్చాడు. "పదండి మాష్టరూ బయటకెళ్దాం" అన్నాడు.

"పర్మిషన్ తీసుకున్నావా ?" అన్నాను నేను లేస్తూ.

తల ఊపాడు తీసుకున్నట్లుగా. బిల్లు చెల్లించి బయటపడ్డాం. ఇరువురం నడుస్తూ పార్కుదాకా వొచ్చాం. "ఇదేనా రాములూ నీ కొత్త ఉద్యోగం ... ?" అన్నాను నేనే ముందుగా సంభాషణ ప్రారంభిస్తూ.

"అవును మాష్టరూ ... ! మీకు నచ్చలేదా ?" అన్నాడతను నా ముఖంలో భావాలు అదోలా వుండటం కనిపెట్టి.

"ఉహు ... ! అదేం లేదు — ఇందులో నచ్చకపోవడానికేముంది ? కానీ ఈ ఉద్యోగం వల్ల నీకెలా తీరుబడి దొరుకుతుందాని ఆలోచిస్తున్నా — "

దీనికి రాములు తేలిగ్గా నవ్వేసాడు —

"చాలా తీరుబడి మాష్టరూ! నా డ్యూటీ రోజూ ఉదయం సాయంత్రం మార్కెట్‌కి వెళ్లి లిస్టు ప్రకారంగా హోటల్‌కి కావాల్సిన సరుకులు తీసుకురావటమే. ఎప్పుడన్నా హోటల్లో రద్దీ ఎక్కువైనప్పుడు మాత్రం ఈ బేరర్ అవతారం దాల్చక తప్పదు. రెండు పూటలు భోజనం. చదువుకోడానికి కావాల్సినంత తీరుబడి — "

రాములు మొహం ప్రకాశవంతం కావటం గమనించాను. చదువు అనే అతని యజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగుతున్నందువల్ల కల్గిన సంతోషమది.

"మరి ఉండటం ఎక్కడ... ?"

"ఇక్కడే మాష్టరూ ! ఈ హోటల్‌కి వెనక సందులోనే చిన్నగది. నాతోపాటు మరో సర్వర్ కూడా వుంటాడు. రూము చిన్నదే కాని అనుకూలంగా వుంది. ముఖ్యంగా లైటుంది..." రాములు చెప్పుకుపోయాడు.

"మరి జీతం... ?"

ఈ ప్రశ్నతో రాములు ఉత్సాహానికి కొద్దిగా బ్రేకు పడినట్లయింది. తల వంచుకొని చిన్నగా అన్నాడు. "అవును ! జీతం చాలా తక్కువ. నేను రిక్షా నడిపినప్పటికంటే కూడా చాలా తక్కువ మొత్తం వొస్తుంది. అయినా వొప్పుకున్నాను. నాక్కావాల్సింది చదువుకోవడానికి తీరుబడి మాష్టరూ ! తక్కువ జీతానికైనా ఒప్పుకున్నది అందుకే. తిండి సమస్య లేదు

## "కళ్లకు కట్టినట్లు !"

దివిలోని చంద్రుడిని
కప్పడానికి ప్రయత్నించే
నల్లని మచ్చల్లాంటి
మేఘాల గుంపులు చూస్తూవుంటే...
భువిలోని నీతిపరుణ్ణి
లొంగదియ్యాలని ప్రయత్నించే
అవినీతిపరుల యత్నాలు
కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి !


ఎన్. వి. ఆర్. సత్యనారాయణమూర్తి


అతను లేచినుంచున్నాడు.
చుట్టూ చూశాడు.
నాలుగు వేపులా నాలుగు
గోడలున్నాయి చేతికి
అందుతున్నట్టే.
ఒకదాన్ని చేత్తో
తాకబోయాడు.
'నన్నంటుకోకు' అన్నట్టు
వెనక్కి జరిగిపోయిందది.
మిగతా గోడలు కూడా అంతే!
ఏమిటీ విడ్డూరం?

1999

సైన్సు రచనల్లో
సాటి వేరే లేరని
మరోసారి రుజువు
చేయనున్న
శ్రీ ఎన్.ఆర్.నంది
నవల

రేపటి తరానికి
ఈతరం పత్రిక
పల్లకి
సచిత్ర వార పత్రిక



AND

**He Comes Back....**

అనుక్షణం సస్పెన్స్... థ్రిల్
వళ్ళు గగుర్పొడిచే సంఘటనలతో...

యండమూరి వీరేంద్రనాథ్
'పల్లకి'
సచిత్ర వారపత్రికకై
రాసే సీరియల్
నవల

**రేపటి తరానికి ఈతరం పత్రిక**

**పల్లకి**

**సచిత్ర వార పత్రిక**


# పొగమేడలు

కనుక జీతంలో కొంత డబ్బు పుస్తకాలకీ, ఇంటద్దెకీ ఉంచుకొని మిగతాది మా అయ్యకు పంపుతాను."

"మరి మీ తండ్రికి విషయం తెలుసా ?"

"అమ్మో...లేదు మాష్టారూ! తెలియదు. తెలిస్తే మా అయ్య ఊర్నుండి నేనిల్లు చేరేదాకా గొడవ చేస్తాడు. బలవంతంగా నన్ను లాక్కుపోతాడు. మళ్ళా ఆ రిక్షా తొక్కుతూ, డబ్బు కోసం యాతనపడుతూ, ఆరోగ్యం చెడగొట్టుకుంటూ... ఆ దుర్భర జీవితం నాకొద్దు మాష్టారూ ! నేను చదువుకోవాలి. నా జీవితంలో వృధాపోయిన కాలాన్ని అధిగమించాలి –"

అతని కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగినయ్. బాధగా అరచేతుల్లో మొహం దాచుకున్నాడు. అతని భుజంమీద ప్రేమగా తట్టాను –

"మాష్టారూ ! మీరు చెప్పండి. నేను చేసింది తప్పా ? నన్ను నేను వృద్ధి చేసుకోవడానికి, నా ఆశయం నెరవేర్చుకోడానికి ఈ పని చేసాను. ఇది తప్పా... ?" చటుక్కున న్నా చెయ్యి గట్టిగా పట్టుకుంటూ అడిగాడు రాములు.

"నో...! నాటెటాల్ రాములూ ! నీది తప్పుపని అని ఎవ్వరూ అనరు. మంచి నిర్ణయం తీసుకున్నావు. చదువుకో – బాగా చదువుకొని పరీక్షలకి కూర్చో, నీకేది కావాల్సివచ్చినా నా దగ్గరకు రా. నీ కర్థంకాని పాఠాలు, పుస్తకాలు, ఆఖరికి డబ్బు కావాల్సి వొచ్చినా సరె – మొహమాటపడకు – వింటున్నావా ?"

తల ఊపాడు రాములు కృతజ్ఞతగా చూస్తూ.

"అన్నట్టు ఆదివారం మా యింటికి రా. నీకోసం కొన్న కొత్త పుస్తకాలున్నాయి తెచ్చుకుందువుగాని. విష్ యు బెస్టాఫ్ లక్" ఆప్యాయంగా రాములు చేయి నొక్కి పార్కు బయట కొచ్చేసాను.

*   *   *

ప్రతి ఆదివారం మా యింటికి రావటం అలవాటు చేసుకున్నాడు రాములు. అప్పుడప్పుడూ తోచని పాఠాలు చెప్పేవాన్ని, రాములు చాలా జీనియస్. వయసుకన్నా మనస్సు ఎక్కువగా ఎదిగినవాడు. ఎకడమిక్ చదువంతా అతనికి చాలా తేలిగ్గా వుంది.

పరీక్షలకి చదివినా రాములు ఇతర సాహిత్య పుస్తకాలు చదవటం మానలేదు. డిక్షనరీ సహాయంతో ఇంగ్లీష్ పుస్తకాలు సైతం ఆకళింపు చేసుకోవడానికి అతడుపడే తాపత్రయం నాకు అద్భుతంగా అన్పించేది.

రెండు నెలల తర్వాత ఓ రోజు నేను అనుకోకుండా స్వగ్రామం వెళ్లాల్సి వొచ్చింది మా నాన్న ఏవో పొలం తగాదాల్లో ఇరుక్కుని రమ్మని రాయటం వల్ల నాలుగురోజులు సెలవు పెట్టి వెళ్లిన నేను తప్పనిసరై మరో పదిరోజులు సెలవు పొడగించుకొన్నాను. అక్కడ వ్యవహారం సెటిల్ చేసుకుని తీరా బయల్దేరుదామనుకునే సరికి ఒంట్లో నలతగా అన్పించి అది జ్వరంలోకి దిగటంతో ఆగిపోక తప్పలేదు.

దాదాపు ఇరవై రోజుల తర్వాత కాలేజిలో అడుగు పెట్టాను. పీరియడ్స్ ముగించుకొని బయటపడేసరికి నాలుగున్నర దాటింది. బయట కొచ్చి రోడ్డు క్రాస్ చెయ్యాలని నిలబడ్డాను.

అంతలో "నమస్కారం మాష్టారూ ! రిక్షా కావాలా ? " అనే మాటతోపాటు రివ్వున ఓ రిక్షా దూసుకు వొచ్చి నా పక్కనే ఆగింది.

ఉలిక్కిపడి చూస్తే రాములు. నేను నివ్వెరపోయి నిలబడ్డాను. "ఎక్కండి మాష్టారు!" రాములు రెట్టించడంతో తేరుకొని రిక్షా యెక్కాను.

రిక్షా పరిగెడుతుంది. రిక్షాలాగే నా మనసులోనూ ఆలోచనలు పరిగెడుతున్నాయి. ఎందుకిలా జరిగింది ? ఈ దుర్భర జీవితంలోకి రాములు మళ్లా ఎందుకొచ్చాడు ? చదువును సర్వస్వంగా భావించనవాడు దాన్నొదిలి తిరిగి రిక్షా ఎందుకు తొక్కుతున్నాడు... ?

"మాష్టారూ ! మీకు కోపంగా వుంది కదూ ? "

రాములు ప్రశ్నకి 'కోపమెందుకోయ్ ? " అన్నాను. కానీ నా స్వరంలో ధ్వనించిన ఆవేదన గ్రహించాడు రాములు.

"నాకు తెలుసు మీరు బాధపడ్తారని" – రాములు చెప్పసాగాడు. "మీరు ఊరెళ్లాక చాలా మార్పులు జరిగాయి మాష్టారూ ! మా అయ్య మళ్లీ పెండ్లి చేసుకున్నాడు. భార్యతోటిదే లోకం అన్నట్లుగా వుంటున్నాడు. నా చెల్లెళ్లూ తమ్ముడూ వీధుల్లో ముష్టెత్తుకుంటున్నారు. వాళ్ల కడుపులు మాడినా కన్నతండ్రికి కరుణ లేదు. ఆ పసివాళ్ల మొహాలు చూడలేకపోయాను మాష్టారూ ... అందుకే లొంగిపోయాను."

మా ఇంటిముందు రిక్షా దిగుతూ నేను రాములు మొహంలోకి చూశాను. ఏ భావాలు లేకుండా వుంది.

జేబులోంచి రెండురూపాయల నోటు తీసి అతని కందిస్తుంటే రాములు చెయ్యి మామూలుగా అందుకుంది. నా చెయ్యి మాత్రం కొద్దిగా వొణికింది.

"నన్ను క్షమిస్తారు కదూ మాష్టారూ ?" ఈ మాటలు రాములు దీనంగా అనలేదు – మామూలుగా అన్నాడు.

నాకాశ్చర్య వేసింది– ఇతనికి బాధగాలేదా ? లేక బాధలు మోసి మోసి ఏర్పడిన నిర్లిప్తతా అది ... ? ?

నేను మౌనంగా వెనుదిరిగాను మెట్లెక్కుతుంటే విన్పించింది రాములు చిన్నగా పాడుకుంటూ వెళ్లిపోవటం–

"చూడు చూడు నీడలు ...! నీ కలు పొగమేడలు ..."

★